

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 24-6-2025
పేజీలు : 5

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

మత్తు పదార్థాలకు బానిసలై

భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

జిల్లా ఎస్పిఅశోక్ కుమార్

జగిత్యాల,జూన్ 23, (ప్రజాజ్యోతి)

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో మొక్కలు నాటే కార్యక్రమం.ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత/విద్యార్థులు కలిసి కట్టుగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ అన్నారు.

మిగతా 4లో...



4

‘ఇన్స్పైర్ అవార్డ్స్ - మానక్’

## పోస్టర్ ఆవిష్కరణ



# ఎవరికీ పట్టని ఈ-నామ్

- కమీషనదారుల ఇష్టారాజ్యం - అధికారుల నామమాత్రపు సూచనలు

**జగిత్యాల,జూన్ 23**

రైతు ఉత్పత్తులను జాతీయస్థాయిలో క్రయవిక్రయాలు నిర్వహించాలని 2016లో కేంద్ర ప్రభుత్వం తిరుమలగిరి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లను ఈ-నామ్‌కు ఎంపిక చేసింది. 2017 నుంచి సూర్యాపే ట మార్కెట్‌లో అమలుకు ఒక్కో అడుగు వేసింది. పరికరాలు అమర్చడం, మార్కెట్ సిబ్బందికి, కమీషనదారులకు ఆనలైనలో ఎలా వ్యవసాయ ఉత్పత్తులను క్రయవిక్రయాలు జరపాలని అవగాహనలు కల్పించా రు. ఈ-నామ్ విధానం పూర్తి స్థాయిలో వినియోగంలోకి రావడానికి ఏళ్లు పట్టింది. ఇంకా కొంతసమయం పడుతుందని మార్కెట్ సిబ్బంది చెబుతున్నారు. సూర్యాపేట మార్కెట్‌కు రైతులు వ్యవసాయ ఉత్పత్తు లు తీసుకువస్తే ఈ-నామ్(ఆనలైన)లో గేట్ ఎంట్రీ, ఎగ్జిట్, లాట్ నెంబర్లు కేటాయింపు ఆనలైనలో నమో దు చేసి రైతులకు తక్‌పట్టీలు ఇవ్వాల్సి ఉంది. ఇవి వచ్చే వరకు సమయం పడుతోందని కమీషనదారులను మ్యానువల్‌గా ఇవ్వాలని అప్పటి మార్కెట్ సిబ్బంది సూచించినట్లు సమాచారం. నిబంధనల ప్రకారం రైతులకు ఆనలైన తక్‌పట్టి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే కమీషనదారులకు రూ.100 ఉత్పత్తులకు రూ.2 కమీషన తీసుకోవాలని నిబంధన ఉంది. హమాలీలు, దడవాయి, డబ్బావాలాలు, స్వీపర్లకు కలిపి 65 కిలోల బస్తాకు రూ.30.25 కమీషన తీసుకోవాలని నిబంధన ఉంది. అయితే కమీషనదారులు తమకు నష్టం కలుగుతోందని, ఖర్చులు పెరిగాయని అనధికారికంగా క్యాష్‌కటింగ్ పేరుతో 50 పైసలు అదనంగా వసూళ్లు చేయడం మొదలుపెట్టా రు. అయితే ఈ విధానం నాలుగేళ్లుగా సాగుతున్నా పాలకులు, అధికారులు నియంత్రించలేకపోయారు. అయితే ఈ-నామ్ తక్‌పట్టీల్లో కమీషన రూ.2 కనిపిస్తోందని, రైతులకు నేరుగా తక్‌పట్టీలు ఇస్తే కమీషనదారులను రైతులు నిలదీస్తారని కంప్యూటర్ తక్‌పట్టీ లు ఇవ్వకుండా మ్యానువల్‌గా కొన్నేళ్లుగా ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఆనలైన తక్‌పట్టీలు ఇవ్వాలని మార్కెట్ సిబ్బంది ఆదేశించినా కమీషనదారుల్లో మార్పు రావడం లేదని సమాచారం. ఇదిలా ఉండగా తక్‌పట్టికల పుస్తకాలను రూ.100లకు కమీషనదారులు కొనుగోలు చేసి తక్‌పటిక్టలను రైతులకు ఇవ్వాలని మార్కెట్ సిబ్బంది నిబంధన పెట్టారు. అయినప్పటికీ కమీషనదారులు మాత్రం నిబంధనల కు విరుద్ధంగా వసూలు చేసే రూ.50 పైసలు తమకు రాకుండా పోతాయని అమలుచేయడం లేదు. మరికొందరు కంప్యూటర్ తమకు రాదని, 60 ఏళ్లు పైబడిన కమీషనదారులం ఉన్నామని సాకులు చెబుతూ ఆనలైన తక్‌పట్టీలు రైతులకు ఇవ్వకుండా మ్యానువల్ తక్‌పట్టీలు ఇస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసిన 32,వ వార్డు ఇంచార్జ్ ఎం.ఏ వసీం





**కోరుట్ల జూన్ 23 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని 32,వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణానికి కోరుట్ల పట్టణ 32,వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం.ఏ వసీం సోమవారం ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.ఏ వసీం మాట్లాడుతూ 32 వ వార్డులో దాదాపు 20 మంది ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

ఇందులో భాగంగా నేటి రోజున 03 ఇండ్ల గృహ నిర్మాణం కొరకు ముగ్గు వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తాటిపర్తి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కొరకు కృషి చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ తిరుమల గంగాధర్, వార్డు ప్రజల కోసం కష్టపడి పని చేస్తున్న 32,వ వార్డ్ ఇంచార్జ్ ఎం.ఏ వసీంలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో 32,వ వార్డులో ఎం.ఏ వసీం ఆధ్వర్యంలో మరిన్ని ప్రజాసేవ కార్యక్రమాలు, వార్డ్ అభివృద్ధి పనులు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వేణుగోపాల్, ఎం.ఏ రహీం, ఎంఏ బారీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**జమ్మికుంట, జూన్23( ప్రజాజ్యోతి ):**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బిజెపి సీనియర్ నాయకులు జమ్మికుంట పట్టణ మాజీ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. సోమవారం డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాని దివస్ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పలు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం కార్యకర్తలతో కలిసి మల్లేష్ చెట్లు నాటారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఒకే చట్టం, ఒకే జెండా ఉండాలని, ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు నేరుగా అందాలని, తద్వారా పేదరికం లేనటువంటి భారతదేశాన్ని నిర్మించాలని, శ్యామ ప్రసాద్ ముఖర్జీ అనేక ఉద్యమాలు చేశాడని, అతని ఆశయాలకు కనుగుణంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహొసపేత నిర్ణయాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్నదని మల్లేష్ గుర్తు చేశారు. శ్యామప్రసాద్ ముఖర్జీ బలిధానమైన జూన్ 23 నుండి అతని జయంతి అయిన జులై 6వ తేదీ వరకు బిజెపి కార్యకర్తలు వారి బూత్ లల్లో చెట్లను నాటాలని మల్లేష్ పిలుపునిచ్చారు. చెట్లను నాటడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించవచ్చుని, రాబోయే తరాలకు పొల్యూషన్ లేనటువంటి వాతావరణం నిర్మాణానికి చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని, ప్రజలకు ఉపయోగపడే ఫలాలను అందిస్తాయని మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోడె%శీ% రాజు, ఠాగూర్ రాకేష్, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, పుల్లూరి ప్రశాంత్, నాగపురి విజయ్, కవంపల్లి రాజేందర్, వీణవంక శివ,తదితరు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 23:**

బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరిపారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఉపన్యాయవాదిగా రాజకీయవాదిగా జాతీయ భావం కలిగి సమాజ సేవ కలిగిన మహానీయుడు అని అన్నారు. ఒకే దేశం ఒకే ప్రధాని అనే నినాదంతో భారతీయ జన సంఘ్ ను స్థాపించి దేశం కోసం ధర్మం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ లో ను సేవలందించి ఆదర్శంగా నిలిచిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ ని నేడు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని బుర్ర వెంకటేష్ గౌడ్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య సీనియర్ నాయకుడు సుద్దాల



వెంకటరాజ వీరు గుండ సురేషు గోపగాని స్వామి వెంకటేశ్వర్లు అశోక్ శ్రీనివాస్ సారంగపాణి రాజేందర్ సదానందం మహేష్ ప్రభాకర్ శ్రావణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట, జూన్23( ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో మాజీ జెడ్పిటిసి ఆరుకాల వీరేశ లింగం సోదరి గజలే రాజేశ్వరి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వోడతల ప్రణవ్ పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్, పుల్లూరి సదానందం, ఎర్రం సతీష్ రెడ్డి, సాయిని రవి,దేశిని సదానందం, శ్రీపతి నరేష్, మేడిపల్లి రవి,నాగరాజు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట, జూన్23( ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మడిపల్లి గ్రామంలోని మృతురాలు అంబాల వజ్రమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ అంబాల వజ్రమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని అంబాల వజ్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నగరం గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు సంపత్, అంబాల రాజు, అంబాల చంద్రయ్య, శనిగరపు రవీందర్,రాం సురేష్, సిరిసిల్ల కిషన్, కొలుగూరి చిన్న కల్వల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**

**రాయపర్తి జూన్ 23 ప్రజా జ్యోతి:**

మండలంలోని గ్రామాల రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.సోమావారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, వర్ధన్నపేట ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామం, రాయపర్తి మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంను నరుకుడు వెంకటయ్య, చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ , వర్ధన్నపేట , శ్రీ సరికొండ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి నరుకుడు వెంకటయ్య, చైర్మన్ మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు కలవని ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొనుటకు గాను ప్రభుత్వం బడ్జెట్ కెటాయించందం జరిగిందని, ఇప్పటికే వర్ధన్నపేట మరియు రాయపర్తి మండలంలో ఇట్టి పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని మిగిలిన ఐనవోలు మండలంలో త్వరలోనే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసినారు.

# కాంగ్రెస్ హయంలోనే నూతన రోడ్లు

**ప్రజల మౌలిక వసతుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం - బీ.ఆర్.ఎస్ పార్టీ మోసపూరిత పార్టీ**

**మండలాలను అనుసంధానం చేస్తూ నూతన డబల్ రోడ్డు నిర్మాణాలు..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్ 23** :పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రం నుండి గర్రెపల్లి వరకు ?6 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే డబల్ రోడ్డు పనులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..గత బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఎలిగేడు నుండి సుల్తాన్ పూర్ వరకు గర్రెపల్లి రోడ్డు వైపుగా రూపాయలు 6 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విజయరమణ రావు విమర్శించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకున్నాం అలాగే త్వరలోనే సుగ్లంపల్లి నుండి ముప్పిరితోట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. నియోజకవర్గంలో ఏడాది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తాం అని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎమ్మార్వో ఆర్ అండ్ బి ఏ ఈ లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, అర్షణాలి వెంకటేశ్వర్ రావు, కోరకంటి వెంకట్వేశ్వర్ రావు, నర్సరీ సుధాకర్రెడ్డి, రమేష్ బాబు, బూర్ల సత్యం, సత్యనారాయణ, రమేష్, తిరుపతి, రాంచంద్రం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట, జూన్23( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు అని నినదించిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకుని అన్ని బూత్ లలో నివాళులు అర్పించి, మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ కాశ్మీర్ కి ప్రత్యేక స్వయంప్రతిపత్తి ఆర్టికల్ 370 కల్పించిన ఢిల్లీ ఒప్పందాన్ని వ్యతిరేకించి, ఆనాటి కాంగ్రెస్ పార్టీ నుండి బయటకి వచ్చిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు 21 అక్టోబర్ 1951లో జన్ సంఘ్ పార్టీ స్థాపించి పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు, జన్ సంఘ్ పార్టీ 1952 ఎన్నికల్లో మూడు ఎంపీ సీట్లు, 33 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుందని, ఆనాడు నెహ్రూ ప్రభుత్వాన్ని కాశ్మీర్ కి ఆర్టికల్ 370 ప్రకారం స్వయంప్రతిపత్తి కల్పించాలని కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా అడిగిన వెంటనే నెహ్రూ ప్రధాని హోదాలో కాశ్మీర్ కి ప్రత్యేక స్వయంప్రతిపత్తి హోదా కల్పించడాన్ని వ్యతిరేకించి, ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు ఉండరని నినాదంతో కాశ్మీర్ పర్యటన వెళ్ళిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ ని



కాశ్మీర్ రాష్ట్రంలోని షేక్ అబ్దుల్లా ప్రభుత్వం 13 మే 1953 లో అరెస్టు చేసి జైలుకు పంపిందని, నెల రోజుల వ్యవధిలోనే జూన్ 23 1953 లో జైలులో మరణించారని గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, దండు కొమురయ్య, ఆవాల రాజిరెడ్డి, కంకణాల రామారెడ్డి, రావుల మహిపాల్, కొండాపర్తి ప్రవీణ్, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, రాజు, తాటికంటి మల్లేష్, కేస స్వరూప, గంగాభవాని వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుద్ధ త్రాగునీటి ప్లాంటుకు వినతి



**సుల్తానాబాద్ జూన్ 23 (ప్రజా జ్యోతి)** ప్రజలకు శుద్ధ త్రాగు నీరును అందించేందుకు సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వాటర్ ప్లాంటుకు అనుమతి ఇవ్వాలని క్లబ్ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమ్మద్ నియాజ్ కు అనుమతి కోసం దరఖాస్తు అందించారు. పూసాల లో ప్రజలకు అతి చౌకగా శుద్ధి చేసిన మంచి నీరును అందించే ప్లాంటుకు గతంలో షెడ్డు నిర్మాణం జరిగి ఉన్నది, అట్టి షెడ్డులో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం ద్వారా త్వరలో శుద్ధ జల ప్లాంటు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, జూపల్లి తిరుమల్ రావు తదితరులు పాల్గొన్నారు.


# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కొనరావుపేట: జూన్.23(ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేములవాడ లోని ప్రభుత్వ కళాశాల మైదానంలో యోగా వేడుకలు ఈనెల 21 నుండి ప్రారంభించారు ఆయుష్ శాఖ మరియు పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో 450 మంది సాధకులతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ జిన్న సత్యనారాయణ టీజీఎస్ డబ్ల్యు ఎస్ ప్రిన్సిపాల్ డా: స్వరూప ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ ఆయుష్ విభాగం టౌన్ ఎస్ఐ వెంకట్ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎల్లయ్య ఆయుష్ యోగ శిక్షకులు ఎలిగేటి కృష్ణ ఆశ వర్కర్లు పాల్గొన్నారు





# శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కి మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



**ఇల్లందకుంట,జూన్23( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా చిత్ర పటానికి నివాళులర్పించి మొక్కలు నాటారు. రమణారెడ్డి మాట్లాడుతూ గొప్ప దేశభక్తి, దూర దృష్టిగల నాయకుడు, విద్యావేత్త జాతీయ వాది. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన్ దో నిసాన్ నహి చలేగా నహి చలేగా అంటూ జమ్ము కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు చేయడం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు అని అన్నారు. వారు తన జీవితాన్ని సిద్ధాంతానికి కట్టుబడి అంకితం ఇచ్చారు. బాష,కులం మతం ఏదైనా సరే భారతీయులందరూ ఉమ్మడి సంస్కృతికి వారసులన్నారు. వారి ఆలోచనలో ముందుకు తీసుకెళ్లే మోదీ ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు నూతన విద్యా విధానం అమలు చేసిందన్నారు. దేశంలో సామాజిక న్యాయం అవసరమని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరుకునే వారని వారి ఆలోచనకు అనుగుణంగా సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ సబ్ కా విశ్వాస్ అనే న మంత్రాన్ని అనుసరిస్తుందన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు అందరూ నడుచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్, అబ్బిడి తిరుపతి రెడ్డి,ఇంగ్లే రమేష్, చల్లూరి కుమార్,అబ్బిడి చంద్రారెడ్డి,అబ్బిడి సురేందర్ రెడ్డి,బైరెడ్డి రాజిరెడ్డి, కొడారి అయ్యప్ప, రామ్ శివ, మల్లేష్, మేకల మురళి, తిప్పరబోయిన సమ్మయ్య,కోడం భరత్, ఓదెలు, కార్యకర్తలు పాలుగొన్నారు.

# యాదవుల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయండి

**- యాదవుల ఆత్మ గౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ - బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్**

**కోరుట్ల జూన్ 23 ప్రజాజ్యోతి ప్రతినిధి**
ఈనెల 30 వ తేదీ రోజున హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యాదవుల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్, జర్నలిస్ట్ పోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ యాదవ్ అన్నారు..సోమవారం యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన కోరుట్ల పట్టణ కేంద్రంలో యాదవ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని, జనాభా ప్రాతిపదికన యాదవులకు నామీనేటెడ్ పదవులలో యాదవులకు స్థానం కల్పించాలని,పదివేల కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్యా ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్ లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోయాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా



వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, జిల్లా ముఖ్య నాయకులు, తొట్ల చిన్నయ్య, మ్యాదరవేని రామాంజనేయులు, తిప్పన వేని రవి, అంకం శంకర్, గుండెల నాగేష్, ముక్కెర లింబాద్రి,జాల వినోద్,అరికంటి సాగర్, జాల చిన్న మొండయ్యా,ముక్కెర రాజగంగారాం, అలిశెట్టి భుచ్చి రాములు, అంజయ్య, మహేష్,గడేలా ప్రకాష్,అసరి అంజయ్య,దానవేణి సంజీవ్,డబుల్ మల్లేష్,అలిశెట్టి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు..

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్.**

**మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు**

**జిల్లా ఎస్పిఅశోక్ కుమార్**

**జగిత్యాల,జూన్ 23, (ప్రజాజ్యోతి)**
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో మొక్కలు నాటే కార్యక్రమం.ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత/విద్యార్థులు కలిసి కట్టుగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ అన్నారు.మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ చేస్తున కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా నాంది పలికినట్టైంది," అన్నారు.జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం



జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా చేపడతామన స్పష్టం చేశారు. యువతలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ సిబ్బంది తో కలిసి "జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు.మీ జీవితాన్ని నాశనం చేస్తాయి.డ్రగ్స్ కు నో చెప్పండి" అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన " అయామ్ ఆంటీ డ్రగ్ సోల్జర్స్ " అనే సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ,ఎస్పీ ఇతర అధికారులు సిబ్బంది ఫొటోలు దిగారు.

## 'ఇన్స్పైర్ అవార్డ్స్ - మానక్' పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల్ టౌన్,జూన్ 23, (ప్రజాజ్యోతి)**
పాఠశాల స్థాయి విద్యార్థుల మేధస్సు పదును పెట్టడానికి, వారిలోని వినూత్న ఆలోచనలు బహిర్గతం చేసి నూతన ఆవిష్కరణలు కనిపెట్టడానికి, సమాజంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించడానికి ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ ఒక వేదికగా పనిచేస్తోంది,జిల్లా లోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల నుండి ఇన్స్పైర్ అవార్డుల కొరకు నామినేషన్ల స్వీకరణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా విద్యాధికారి కె రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ పాఠశాలలు,



ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. 6వతరగతి నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొనాలన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయుల సహకారం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాడానికి విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్ , జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మాధకద్రవ్యాల ఉచ్చులో పడొద్దు




**కొడిమ్యాల,జూన్ 23,(ప్రజాజ్యోతి):**
విద్యార్థులు మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కళాశాల ప్రిన్సిపాల్ వేణు,కళాశాల ఆంటీ డ్రగ్ కమిటీ సభ్యుడు బండ్ల భాస్కర్ పేర్కొన్నారు.సోమవారం మాదక ద్రవ్యాల నిషేధంపై మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల ఎదురయ్యే అనారోగ్య సమస్యలను విద్యార్థులకు వివరించడం జరిగింది.యువత మాధకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని డ్రగ్స్,మద్యం తాగడం ఒక వ్యసనంగా మారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని అన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు,అధ్యాపకులకు తెలియజేసి సమాజంలో డ్రగ్స్ అరికట్టడంలో ముందుండాలని తెలిపారు. అధ్యాపకులు,విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## డ్రగ్స్,ట్రాఫిక్ నియామలపై అవగాహన సదస్సు

**- కోరుట్ల సీఐ సురేష్ బాబు**

**కోరుట్ల జూన్ 23 ప్రజాజ్యోతి ప్రతినిధి**



పట్టణంలోని పి.ఆర్.బి.యం కళాశాలలో కోరుట్ల పోలీస్ శాఖ వారిచే విద్యార్థులకు డ్రగ్స్, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ డ్రగ్స్ పైన విద్యార్థులను అనగాహన కల్పిస్తూ వీటిని వాడటం వల్ల చట్టపరమైన శిక్షలను విద్యార్థులకు వివరించడం తో పాటు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే సమస్యలను, ఆర్థిక సమస్యల గూర్చి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. కోరుట్ల పట్టణానికి డ్రగ్ రహిత తీర్చిదిద్దడానికి పిల్లలతో ప్రతిజ్ఞ -చెయించాడు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామచంద్రం, కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది సందీప్, రాజేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లహ మియా గుట్ట వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**కోరుట్ల జూన్ 23 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణంలోని అల్లమియ్యా గుట్ట ప్రాంతంలో నూతనంగా ఏర్పడిన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను కోరుట్ల ఈద్గా కమిటి అధ్యక్షుడు అస్రార్ పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్షుడు షేక్ షబ్బీర్ మాట్లాడుతూ సామాజిక మరియు వెల్ఫేర్ కార్యక్రమాలు చేసి వెల్ఫేర్ అసోసియేషన్ మరియు గుట్ట ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ న్యాయ సలహాదారులుగా ఫసిఒద్దిన్ ను ఎన్నుకున్నారు..

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ 23:** ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు .సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం జిల్లాలో పెంచెందుకు వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పట్ల ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని, సబ్సిడీ, డ్రిప్ ఏర్పాటు, మొక్కలు నాటడం త్వరితగతిన జరిగిపోవాలని, రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు, రైతులకు సబ్సిడీ త్వరితగతిన అందించాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకునేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 880 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు రైతులు ముందుకు వచ్చారని, వీరికి అవసరమైన మంజూరు ప్రక్రియ త్వరగా అందించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ పంట దిగుబడి చాలా అద్భుతంగా వస్తుందని, రైతుల వద్ద నుంచి కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేస్తున్నారని, ప్రస్తుత సీజన్ లో 100 ఎకరాల వరకు ఆయిల్ పామ్ పంట దిగుబడి వస్తుందని అంచనా వేసామని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానల్ లలో ఆయిల్ పంప్ పంటలు సాగు చేస్తున్న రైతులకు వస్తున్న ఆదాయం వివరాలతో మంచి ప్రోగ్రామ్ ప్రసారం అయ్యేలా చూడాలని అన్నారు. 100 ఎకరాల వరకు ఒకే స్ట్రెచ్ లో రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేస్తే కంపెనీ ప్రతినిధులు ఆయిల్ మిల్ ఏర్పాటు చేస్తారని అన్నారు.10 ఎకరాల కంటే ఎక్కువ భూములు ఉన్న రైతులను ముందు టార్గెట్ చేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారికి లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖకు సూచించారు. వర్షా కాలంలో రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలని, ప్రతి మండల కేంద్రం పరిధిలో ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి రైతు వేదిక వద్ద రేపు సాయంత్రం 5 గంటలకు జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి కనీసం 300 మంది రైతులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు నాటవద్దు**

**వన మహోత్సవం, ప్రోటోకాల్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ 23:** వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, ప్రోటోకాల్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 30 లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి శాఖ ఎక్కడ మొక్కలు నాటుతున్నామో స్థలాల ఎంపిక వచ్చే సోమవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్, కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శాఖ మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ



పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మన మహోత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలు నాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రోటోకాల్ కింద ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరిని ఆహ్వానించారో వివరాలతో కూడిన నివేదికను ప్రతి శాఖ అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ పరిధిలో పెండింగ్ ఫైల్స్ వివరాలను అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ

**కొనరావుపేట:జూన్.23(ప్రజాజ్యోతి)** మండలం లోని కొలనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన తిరుపతి అన్నారు అలాగే ప్రభుత్వం నుండి ఉచితంగా పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు విద్యను ఎప్పటికప్పుడు



అందేల చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉన్నారు

# డేకేర్ సెంటర్ నిర్వహణకు ఆసక్తి గల వారు జూన్ 30 లోగా దరఖాస్తు సమర్పించాలి

**జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూన్ -23:** వయో వృద్ధుల డే కేర్ సెంటర్ నిర్వహణకు ఆసక్తి గల వారు జూన్ 30 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని వయో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్ ను ప్రభుత్వం మంజూరు చేసిందని, పెద్దపల్లి పట్టణంలో డే కేర్ సెంటర్ నిర్వహించడం జరుగుతుందని, దీనిని రిజిస్ట్ రిజిస్టర్ అయిన సీనియర్ సిటిజన్ అసోసియేషన్లకు అప్పగిస్తామని, 100 శాతం ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.డే కేర్ సెంటర్ నిర్వహణ సామర్థ్యం ఆసక్తిగల సీనియర్ సిటిజన్ అసోసియేషన్స్ జూన్ 30 సాయంత్రం ఐదు గంటల లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు తమ దరఖాస్తులను సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆప్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌజ్ ల పరిశీలన



**గోదావరిఖని , జూన్ 23(ప్రజా జ్యోతి)** రామ గుండం కార్పొరేషన్ వార్డు అధి కారులు సోమవారం అంతర్గాం,మద్దిర్యాల గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ మోడల్ హౌజ్ లను పరిశీలించారు.ఈ సంధర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గ్రౌండింగ్ చేయడంలో కీలక భాద్యతలు నిర్వర్తించే వార్డు అధికారులకు అవగాహన కల్పించడానికి ఈ ఎక్స్ పోజర్ విజిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసే విధానాలను వివరించారు. అనంతరం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హన్మంత రావు నాయక్,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి,ఎఇ భవనేశ్వరి పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫాం పంపిణీ





**కోనరావుపేట: జూన్.23(ప్రజా జ్యోతి)** మండలంలోని పల్లిమక్త ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకలతో పాటు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో పాటు నాణ్యమైన విద్య బోధన అందుతుందన్నారు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో అనుభవము అంకితభావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యను బోధిస్తారని అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివినట్లయితే ప్రభుత్వ పరంగా అందిస్తున్న ఉచిత సౌకర్యాలు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఏ ఏ పీ సి చైర్మన్ జిన్న జ్యోతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ జిన్న అనిల్ కొలనూర్ ప్యాక్స్ మాజీ డైరెక్టర్ చిద్రవేణి ప్రభాకర్ నందగిరి మీనయ్య పంచాయతీ కార్యదర్శి రాజయ్య వివో అధ్యక్షురాలు భవిష్య అంగన్వాడి టీచర్ ఎనగంటి దేవేంద్ర విద్యార్థుల తల్లిదండ్రులు నందగిరి గణేష్ పాల్గొన్నారు

## రామగుండంలో కొనసాగుతున్న వంద రోజుల ప్రణాళికలు



**గోదావరిఖని , జూన్ 23(ప్రజా జ్యోతి)**
వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం కార్పొరేషన్ ఆద్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో రెండు ఇంకుడు గుంతలను,కార్పొరేషన్ కార్యాలయం వెనుక మరో ఇంకుడు గుంతను శుభ్రం చేసి పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి తీసుకువచ్చారు.కార్పొరేషన్ పరిధిలోని 27,49,50డివిజన్ లలో మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టారు.కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో పాటు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేస్తామని నగర పాలక సంస్థ సిబ్బంది,మెప్మా సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సి ఓ లో శ్వేత,ఊర్మిళ,ప్రియ దర్శిని పాల్గొన్నారు.

## ఎలిగేడు నుండి గర్రెపల్లికి డబల్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



సుల్తానాబాద్ జూన్ 23 (ప్రజా జ్యోతి) ఎలిగేడు మండల కేంద్రం నుండి గర్రెపల్లి వరకు ?6 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే డబల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..గత బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఎలిగేడు నుండి సుల్తాన్ పూర్ వరకు గర్రెపల్లి రోడ్డు వైపుగా రూపాయలు 6 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విజయరమణ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకున్నాం అలాగే త్వరలోనే సుగ్లంపల్లి నుండి ముప్పిరితోట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. నియోజకవర్గంలో ఏడాది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తాం అని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎమ్మార్వో ఆర్ అండ్ బి ఏ ఈ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతూష్ రావు, అర్షణాలి వెంకటేశ్వర్ రావు, కోరకంటి వెంకట్వశ్వర్ రావు, నర్హరీ సుధాకర్రెడ్డి, రమేష్ బాబు, బూర్ల సత్యం, సత్యనారాయణ, రమేష్, తిరుపతి, రాంచంద్రం రెడ్డి,%తీ%కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించాలి

### విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ ను అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..



**చిగురుమామిడి జూన్ 23(ప్రజా జ్యోతి)**
ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చైర్మన్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అర్ధమయ్యే విధంగా పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు బోధించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యపెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో రుచికరమైన మధ్యాహ్న భోజనంతోపాటు, రెండు జతల యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.స్పోకెన్ ఇంగ్లిష్,రీడింగ్ కార్నర్, స్పోర్ట్స్ తో విద్యార్థులకు విద్యనందిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోనె శివరాం తెలిపారు.పాఠశాలలో 60మంది విద్యార్థులు ఉన్నారని,ఇద్దరూ రెగ్యులర్ ఉపాధ్యాయులు, ఇద్దరు డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయులు మొత్తం నలుగురు ఉపాధ్యాయులు ఉన్నట్లు చెప్పారు.ఈ సంవత్సరం కొత్తగా 17మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకొని పాఠశాలకు వస్తున్నారని సంతోషం వ్యక్త చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొనె శివరాం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగె పరశు రాములు,ఉపాధ్యాయులు విజయలక్ష్మి,సరళ,మంగలు ఉన్నారు.

# మాదకద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారం

**చొప్పదండి, జూన్ 23(ప్రజా జ్యోతి):**




మాదక ద్రవ్యాలు వాడటం వలన చెడు వ్యసనాలకు లోనై చదువులు వదిలి సర్వస్వం కోల్పోతారని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో సోమవారం ఆంటీ డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలు సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ గంజాయి, మార్ఫిన్, ధూమపానము లకు బానిసలై ఎంతటి ఆకృత్యాలు ,నేరాలు చేయడానికి వెనకాడరని తెలిపారు. భారత ప్రభుత్వం నార్కోటిక్స్ డ్రగ్స్, సైకో ట్రాఫిక్ సబ్స్టాన్సెస్ చట్టాన్ని చేసిందని , మత్తుమందు కలిగి ఉన్నవారు లేదా దానిని పండించేవారు లేదా వ్యాపారం చేసేవారు కఠినంగా శిక్షఅర్హులు అవుతారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసన పరుల్ని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలు మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి కాపాడవచ్చునని తెలిపారు. విద్యార్థులు వాటి బారిన పడకుండా ఉండి మంచిగా చదువుకోవాలని, అలాంటి వారీ గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండల విద్యాధికారి మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో కాన్షియస్నెస్ క్లబ్, ప్రహరీ క్లబ్బులు తరగతికి ఇరువురు విద్యార్థులతో మొత్తం పదిమంది విద్యార్థులచే ఒక ఉపాధ్యాయుని ఇన్చార్జిగా ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయడం అయినదనిచెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుచెప్పినటువంటి మంచి మాటలను గ్రహించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు.ఇంటి ఆవరణలో గాని పాఠశాల ఆవరణలో గాని మీకుఎవరైనా మారక ద్రవ్య పరులు తారసపడిన, మిమ్మల్ని వేధించేవారు ఎదురుపడిన ఉపాధ్యాయులకు తెలుపగలరని కోరారు. చైల్డ్ హెల్ప్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతూ 18 సంవత్సరంలోపు వయస్సు గల బాలబాలికలు మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని చెప్పారు. చుట్టుపక్కల గల వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, పరిచయం లేని నూతన వ్యక్తులు ఎవరైనా ఏమిచ్చినా తీసుకోకూడదని అన్నారు. సెల్ఫోన్ వినియోగం అవసరం మేరకే వాడాలని దానికి వ్యసనంగా మారకూడదని సూచించారు. ఆప్స్ డౌన్లోడ్ చేసుకునే సమయంలో సమ్మతి తెలిపి , ఫోన్ లో ఫొటోస్ పెట్టిన వాటిని ఇతరులు మార్ఫింగ్ చేసి మనల్ని లోపర్చుకొనుటకు ప్రయత్నిస్తారని హెచ్చరించారు. జాగ్రత్తగా ఉండాలని ఫోన్ వాడకం లో స్పృహ (కాన్షియస్నెస్) కలిగిఉండాలని అన్నారు. ఎవరైనా వేధించిన 1098 కు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాన్షియస్ క్లబ్ ఇన్చార్జ్ కానిగంటి రాజమౌళి, పాఠశాల ఉపాధ్యాయులు హరిత, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ఉమాదేవి , ప్రార్థన, అనిత, లక్ష్మి, చంద్రశేఖర్, కిషన్, మీనాక్షి, సిఆర్పి అశోక్, పాఠశాల సిబ్బంది విజయలక్ష్మి ,విజయ,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి

### కోనరావుపేటలో వర్ధంతి వేడుకలు




**కోనరావుపేట:జూన్.23(ప్రజా జ్యోతి)**
డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని బీజేపీ కోనరావుపేట మండలం అధ్యక్షుడు మీర్యాల్కర్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ.గొప్ప దేశభక్తుడు, విద్యావేత్త, జనసం వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ సేవలు ఎనలేనివని కొనియాడారు. దేశంలో రెండు జెండాలు రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు ఉండకూడదనే చట్టాన్ని తిరస్కరించి తన జీవితాన్ని అర్పించిన గొప్ప మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అన్నారు. దేశంలో ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఒకే ప్రధాని అనే స్వప్నం కోసం ప్రాణత్యాగం చేశాడన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ముఖర్జీ ఆశయ సాధన ఆర్టికల్ 370 ని రద్దు చేయడం ద్వారా సాకారమైనదని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పురుషోత్తం రావు, జింక వెంకటి, పరశురాములు, మధు, సురేష్, శ్రీనివాస్ గౌడ్ భాస్కర్,వేణు,విజయ్,సాయి కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.